మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్/నారాయణపేట

# పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి : జిల్లా కలెక్టర్

**ఆత్మకూరు మే 15 ప్రభాతవార్త :** విద్యార్థిని విద్యార్థులు సమాజంలో పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను దగ్గర కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు బుధవారం రోజు ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఎంవీ రామన్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచింనందుకుగాను ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు సోమవారం రోజు సీబీఎస్ఈ ఫలితాల్లో ఎంవీరామన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు పట్టుదలతో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని విద్యార్థులకు కొనియాడారు ఎం.వి రామన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్లోక 500 మార్కులకు గాను 484 మార్కులు సాధించి విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ కొనియాడారు విద్యార్థిని శ్లోకతో పాటుగా దీపిక, నిహారిక తదిరత విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించేందుకుగాను సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థిని విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు ఈ సందర్భంగా ఎంవీ రామన్ పాఠశాల యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



ఎంవీ రామన్ పాఠశాలకు చెందిన విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్

# రైతుల అభివృద్ధే లక్ష్యం

- 2023,24లో ఉత్తమ ప్రగతి సాధించాం
- మార్చి 31 నాటికి 84.03 శాతం రికవరీ
- డిసిసిబి అధ్యక్షుడు కోరమోని వెంకటయ్య వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కోరమోని వెంకటయ్య

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 15 ప్రభాతవార్త:** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో 2023, 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉత్తమ ప్రగతి సాధించామని డిసిసిబి అధ్యక్షుడు కోరమోని వెంకటయ్య తెలిపారు. బుధవారం డిసిసిబి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రైతుల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. 2023,24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నికర లాభం రూ. 1160.86 లక్షలు బ్యాంకు ద్వారా ఆర్జించినట్లు వెల్లడించారు. డిపాజిట్ల ప్రగతి రూ. 97,267 లక్షల నుంచి రూ.105873.72 లక్షలు సాధించామన్నారు. విద్యా రుణాల కింద 91 మందికిగాను 1246.04 లక్షలు అందించినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి 84.03 శాతం రికవరీ సాధించినట్లు పేర్కొన్నారు. 1920లో స్థాపించబడిన డిసిసిబి బ్యాంకు 104 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో సేవలు అందిస్తున్నట్లు కోరమోని వెంకటయ్య వివరించారు. 22 శాఖలు, 79 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 360 వ్యవసాయేతర సహకార సంఘాల ద్వారా రుణసౌకర్యం, బ్యాంకింగ్ సౌకర్యం వ్యవసాయ రుణాలు, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. సమావేశంలో డైరెక్టర్లు బక్కన్న యాదవ్, రంగారెడ్డి, నరసింహారెడ్డి, భూపాల్‌రావు, లక్ష్మి నారాయణ, నరసింహులు, చంద్రనాయక్ పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందిపై పోలీస్ లాఠీఛార్జ్‌కి ఖండన

**వనపర్తి ప్రతినిధి మే 15 ప్రభాతవార్త:** సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సందర్భంగా నారాయణఖేడ్ జిల్లాలో ఎన్నికల సిబ్బందిపై పోలీసులు జరిపిన దాడి అమాను షమని ఈ దాడిని ఖండిస్తున్నట్లు టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య ఉపాధ్యక్షులుహామీద్, బి.వెంకటేష్ సంయుక్త ప్రకటన చేస్తు ఎన్నికల కమిషన్ జారీ చేసిన జీవో 691 ప్రకారంగా రెమ్యూనరేషన్ అమలు చేయాలని కోరుతు ఉత్తర్వులు విడుదల చేసిందని కానినారా యణఖేడ్ ఆర్‌డిఓ నిబంధనలకు వ్యతిరేకంగా రెమ్యూ నరేషన్ చెల్లించడాన్ని టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆందోళన చేశారని పోలీసులనురప్పించి లాటి చార్జ్ చేయించడం హేమమైన చర్యనిఅన్నారు. సంబంధిత ఆర్డిఓపైచర్యలు చేపట్టకుంటేఆందోళనఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య ఉపాధ్యక్షులు

## కొతులగిద్ధె గ్రామంలో
## శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ, శ్రీశ్రీ ఈదమ్మ అవ్వ జాతర..

జోగులాంబ గద్వాల్ జిల్లా నియోజకవర్గ ధరూర్ మండలం కోతులగిద్దె గ్రామంలో శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ,శ్రీశ్రీ ఈదమ్మ అవ్వ జాతర సందర్భంగా బండ్ల చంద్రశేఖర్‌రెడ్డికి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు.



–2లో..

చంద్రశేఖర్‌రెడ్డి సత్కరిస్తున్న కోతుల గిద్ద గ్రామస్తులు



వనపర్తి పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఇందిరా పార్కులో కూర్చోవాలంటే చెత్త చెదారంతో అపరిశుభ్రంగా ఉన్నందు వలన, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి పట్టణ మున్సిపల్ అధికారులు అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను చెత్త చెదారాన్ని శుభ్రపరిచే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలలి

–వివరాలు2లో..

# పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి
- కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పూర్తిగా సేకరించి సరఫరా చేయాలి
- ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి
- సమీక్షలో మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 15 ప్రభాతవార్త:** గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వివిధ శాఖల ద్వారా కొనసాగుతున్న కార్యక్రమాలు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, మురుగు కాల్వలు శుభ్రం చేయాలని ఆదేశించారు. పార్లమెంట్, స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాఫీగా ముగిసిందని, ఎన్నికలలో పాలు పంచుకున్న అధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు కౌంటిగ్ కూడా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలల భవనాల్లో బయట, లోపల అంతటా క్లీనింగ్ చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పెండింగ్ లేకుండా కొనుగోలు చేసి వెంటనే రవాణా చేయాలని అన్నారు. అదే విధంగా ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు మానిటర్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ప్రభుత్వ పాఠశాలల్లో రిపేర్ పనులు, మౌలిక సదుపాయాలు కల్పన వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫాంల కుట్టు పనుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణి పోర్టల్ ద్వారా వివిధ మాడ్యుల్‌లలో పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈఆఫీస్‌లో 15 రోజులకు మించి పెండింగ్ ఉండకుండా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, లీనియర్ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలకు వాటరింగ్ చేయాలని అన్నారు. ప్రతి 3వ శనివారం ప్రభుత్వ కార్యాలయాలు క్లీనింగ్ నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్‌లలో రిపేర్ పనులు పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు కూలీలకు పనులు కల్పించాలని అన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో బయోమెట్రిక్ ద్వారా సిబ్బంది హాజరును సంబంధిత అధికారులు సమీక్షించాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు, సిబ్బంది

# ప్రతి ఉద్యోగి స్ఫూర్తిదాయక బాధ్యతల నిర్వహణతోనే లోక్‌సభ ఎన్నికలు విజయవంతం

-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే15 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది తమ వంతు బాధ్యతలను సమర్ధవంతంగా, స్ఫూర్తి దాయకంగా నిర్వహించడంతోనే నాగర్‌కర్నూల్ లోక్‌సభ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయగలిగామని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి కావడంతో ఎన్నికల అధికారులు సిబ్బంది బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమన్వయం, సమిష్టి కృషి వల్లనే జిల్లాలో ఎన్నికలు విజయవంతమయ్యాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుంచి మే 14వ తేదీ మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఈవీఎంలు భద్రపరిచే ప్రక్రియ వరకు ఎన్నికల నిర్వహణలో వనపర్తి, గద్వాల జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లాల నోడల్ అధికారులు, 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్‌ఓల సహాయ సహకారాల సమిష్టి భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషమని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ విభాగాల ఎన్నికల నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఎన్నికల అధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

# శిశు మరణాలపై విచారణ చేపట్టిన కమిషనర్

**గద్వాల ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్**
**ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు వైద్యులు ఆసుపత్రిలో ఉండాల్సిందే..**
**సమయపాలన పాటించకుంటే వేటు తప్పదు...**
**వైద్యులకు కమిషనర్ హెచ్చరిక**



గద్వాల ఏరియా ఆసుపత్రి వైద్యులతో సమీక్ష నిర్వహిస్తున్న టీవీవిపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్

**గద్వాల ప్రతినిధి మే 15 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులతో తరుచుగా తమ దృష్టికి ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన ఈ సందర్భంగా వైద్యులతో అన్నారు. వైద్యులు, ఇతర సిబ్బంది సమయపాలన పాటించడం లేదని తమకు ఫిర్యాదులు అందినట్లు ఆయన అన్నారు. ప్రతి ఉద్యోగి ఉదయము 9:00 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని కమిషనర్ ఈ సందర్భంగా వైద్యులతో అన్నారు. అలా సమయపాలన పాటించని వైద్యలపై చర్యలుతీసుకోవడం జరుగుతందని ఆయన హెచ్చరిక చేసినట్లు సమాచారం ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్యులు సమయపాలన పాటించడం లేదనే ఫిర్యాదులపై కమిషనర్ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తుంది మీకు ఒకవేళ ఇబ్బందులు ఏర్పడినట్లయితే స్వచ్ఛందంగా పదవి విరమణ చూసుకోవచ్చని హెచ్చరిక చేసినట్లు సమాచారం. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాల్సిన బాధ్యత ప్రతి వైద్యుడిపై ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకోని విధులు సక్రమంగా సమయపాలన పాటించాలని కమిషనర్ వైద్యులతో అన్నట్లు సమాచారం. ఇటీవల ఆసుపత్రిలో కాన్పు సమయంలో శిశువు మృతి సంఘటన పై ఆయన ఆరా తీసినట్లు సమాచారం జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా కమిషనర్ వైద్యులతో అన్నారు. ఆసుపత్రి పరిసరాలన్ని కూడా శుభ్రంగా ఉండాలని ఆసుపత్రిని ఎప్పటికప్పుడు శుభ్రంగాఉంచాలని, వాష్ రూమ్స్ ,అన్ని వార్డులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూపర్డెంట్ ను ఆదేశించినట్లు తెలుస్తుంది రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని కూడా సూపర్డెంట్‌కు కమిషన్ అన్నట్లు తెలుస్తుంది ప్రతి వైద్యుడు మానవతా దృక్పథంతో ఆలోచించి ఆపదలో ఉన్న రోగికి తమ వంతు వైద్య సేవలు అందించాలని సూచించారు.

# పోటీ ప్రపంచంలో రాణించాలి

- విసి లక్ష్మికాంత్ రాథోడ్
- వికలాంగ విద్యార్థులకు టాబ్స్ పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేస్తున్న విసి లక్ష్మికాంత్ రాథోడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే15 ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ లక్ష్మికాంత్ రాథోడ్ ఆకాంక్షించారు. యూనివర్సిటీ పరిపాలన భవనంలో పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్ అండ్ పిజి సెంటర్‌కు చెందిన శారీరక వికలాంగుల విద్యార్థులకు (పిహెచ్‌సి) మూడున్నర లక్షలు విలువ చేసే టాబ్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా విసి లక్ష్మికాంత్ రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులు టాబ్స్ ఉపయోగించి, సాంకేతికతను అందిపుచ్చుకుని ఈ పోటీ ప్రపంచంలో అందరితో సమానంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్, డా.బషీర్ అహ్మద్, డా. అంకం భాస్కర్ పాల్గొన్నారు.



**పీయూలో అమలులోకి లైబ్రరీ మేనేజ్‌మెంట్ సిస్టం...**
**ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్ లక్ష్మికాంత్ రాథోడ్**

పాలమూరు యూనివర్సిటీలో జనసిస్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు లైబ్రరీ మేనేజ్‌మెంట్ సిస్టంను క్యాంపస్ కనెక్ట్ అని యాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చారు. బుధవారం విసి చాంబర్‌లో క్యాంపస్ కనెక్ట్ అనే యాప్‌ను ఉప కులపతి లక్ష్మికాంత్ రాథోడ్ ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా లైబ్రరీలో ఎన్ని బుక్కులు ఉన్నాయి? ఏ బుక్ ఎవరి దగ్గర ఉన్నది అని, స్టాక్ ఎంట్రీలో వివిధ బుక్కులు మొదలగు విషయాలన్ని ప్రతి విద్యార్థికి ఖచ్చితమైన సమాచారం అందుబాటులో ఉంటుందని, తద్వారా విద్యార్థి సమయంఆదా అవుతుందని అన్నారు. రిజిస్టర్ డా. మధుసూదన్‌రెడ్డి, లైబ్రరీ కో ఆర్డినేటర్ డా. అనురాధరెడ్డి, ప్రిన్సిపాల్ డా. చంద్రకిరణ్, డా.అంకం భాస్కర్, యాప్ రూపకర్త విక్రమ్‌రెడ్డి, నందిని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలి





రిటైర్డ్ ఉద్యోగుల సంఘంలో చేరిన వారికి సన్మానం చేస్తున్న వాకిటి శ్రీధర్

**వనపర్తి ప్రతినిధి మే 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ వీరి సమక్షంలో గత నెల టిఎస్‌ఆర్‌టిసి నుండి పదవీ విరమణ పొందిన 10 మంది సభ్యులు వారు వనపర్తిలో విశ్రాంత ఉద్యోగ సంఘంలో నేడు సభ్యత్వం తీసు కోవడం జరిగింది అట్టివారిని సంఘంలోకి శ్రీధర్ శాలువతో సన్మానించి సంఘంలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షులు ఒకటి శ్రీధర్ మాట్లాడుతూ నిర్వి రామంగా ఆర్టీసీ సంస్థల్లో పనిచేసే ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగ విరమణ పొందిన ఆర్టీసీ రిటైర్డ్‌కార్మికులకు ఆసరా పింఛను తెల్ల రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు చేయాలని అదేవిధంగా సంస్థల నుంచి వాళ్లకు రావలసిన అన్ని సదుపాయా లను కల్పించాలని డిమాండ్ చేశారు సంఘంలోకి వచ్చినవారు బి వి రావు జెఆర్‌రెడ్డి ఎస్విరెడ్డి భాస్కర్ మన్యం గోపాల్ రెడ్డి నాగిరెడ్డి ఎల్లయ్య ఖాన్ తదితర సభ్యులను సాదరంగా ఆహ్వానిం చడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వనపర్తి సంఘ సభ్యులు ప్రస్తుతం 268 మంది ఉన్నారు వీరి నుండి ప్రతినెల చందా రూపంలో 30రూపాయలు వసూలు చేయడం .రుగుతుంది దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే వారికి 4000 రూపాయలు దవాన సంస్కారాలు నిమిత్తం ఇచ్చి సంతాపం తెలియజేయడం జరుగుతుంది నేడు వనపర్తి జిల్లాలోనే విశ్రాంత ఉద్యోగుల సంఘం నిర్మించుకోవడం జరిగింది భవన నిర్మాణం నిధులు గత ప్రభుత్వం నుండి 18 లక్షల రైపాయలు తీసుకోని భవన నిర్మాణం పూర్తి చేయడం జరిగింది సంఘము 2003 లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది యాజమాన్యం నుండి ఎవైనా సమస్యలు తీసుకోవాలన్న సంఘం ద్వారా వెళ్లాల్సి ఉంటుంది నేడు భార్య భర్తలు ఇద్దరికి పదవి విరమన పొందిన వారికి డీలక్స్ స్థాయి వరకు బస్సు ప్రయాణంఉచితంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది అదేవిధంగా దురదృష్టవశాత్తు పరమపదించిన వారికి సమానంగా 30వేల రూపాయలు దవాన సంస్కారాలు నిమిత్తం యాజమాన్యం ఇస్తుంది మరి భార్యభర్తలు ఇద్దరికి కూడా యాజమాన్యం తరపున వైద్య సదుపాయం 4లక్షల రూపాయల వరకు మేజర్ ఆపరేషన్స్ చేయించుకోవడానికి ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది ప్రస్తుతం దీర్ఘకాల రోగాలు ఉన్నవారికి రెండు వారికి నెలలకుఒక మారు సరిపడామందులు ప్రతి రెండు నలల కు యాజమాన్యం ద్వారా ఒప్పించి ఆర్టీసీ దవఖానలో ఈ రేషన్ కార్డు ఆసరా పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వైద్యాన్ని అందించాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని విన్నవించుకున్నాం నేటి సమావేశానికి అధ్యక్షత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,జిల్లా అధ్యక్షులు రామ్‌రెడ్డి ఉపాధ్యక్షులు కే ఆర్ సి రెడ్డి, రాఘవ రెడ్డి, ఆర్ఎస్ఎస్ గౌడ్, బి ఉపేందర్, ఎస్ఎంఎల్, జిజిరెడ్డి ఎంఎస్‌గౌడ్ ఎన్ శ్రీనివాసులు బిరాములు స్వామిగౌడ్ తదితరులు పాల్గొని సభను జయప్రదం చేసినారు.

### గ్రూప్-1 యూపి ఎస్సి విద్యార్థులకు

## ఆఫ్ లైన్ టెస్ట్ టైన్ గ్రాండ్ టెస్టుల నిర్వహణ...

**గద్వాల ప్రతినిధి మే 15 ప్రభాతవార్త :** టి.యస్.పి.యస్.సి గ్రూప్-1 ప్రిలిమ్స్,యూపిఎస్సి సివిల్స్ (ప్రిలిమ్స్) అభ్యర్థుల కొరకు ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నట్లు జిల్లా బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి.ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు టి.యస్.పి.యస్.సి గ్రూప్-1 (ప్రిలిమ్స్) ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్ట్ లను బి.సి స్టడీ సర్కిల్,జోగులాంబ గద్వాల నందు ఈనెల 18,20,22,24,25,27,29,31 జూన్ 1,3 తేదీలలో నిర్వహిస్తామన్నారు.అలాగే యూపీఎస్సీ సివిల్స్ (ప్రిలిమ్స్) 2024 గ్రాండ్ టెస్ట్‌లను బి.సి స్టడీ సర్కిల్ సైదాబాద్,హైదరాబాద్ నందు ఈనెల 23,26,28,30,జూన్ 2,4,6,8,10,12 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పైన తెలిపిన గ్రాండ్ టెస్ట్‌లకు అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు బి.సి స్టడీ సర్కిల్ వెబ్ సైట్ నందు ఆన్‌లైన్ లో ధరఖాస్తు చేసుకోగలరని మరిన్ని వివరాలకు ఫోన్ నెం:08546 293022 99085 60268 (లేదా) మొదటి రైల్వే గేట్ దగ్గర గల బిల్డింగ్ నందు బి.సి స్టడీ సర్కిల్ కార్యాలయం ,గద్వాల ఆఫీసు వేళలలో సంప్రదించగలరని అయన ప్రకటనలో తెలిపారు.

## నేడు మార్కండేయ విలాసం వీధి నాటకం



**జడ్చర్ల, మే 15 ప్రభాతవార్త :** జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో చిరుతల శ్రీ మార్కండేయ విలాస వీధి నాటకాన్ని గురువారం ప్రదర్శించనున్నట్లు బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ తెలిపారు. బుధవారం శ్రీ కృష్ణ కళా మండలి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు అంతరించిపోతున్న కళలను కాపాడాలన్న ఉద్దేశంతోనే శ్రీకృష్ణ కళామండలి గ్రామీణ జానపద కళాకారులను ప్రోత్సహిస్తూ భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను చేరువ చేయిస్తున్నామని తెలిపారు మండల పరిసర గ్రామాలలోని కళాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మార్కండేయ విలాసం వీధి నాటకాన్ని తిలకించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రాచీన కళలకు జీవనం పోస్తున్న కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పంతులు గోరంట్ల మల్లేష్, మాజీ ఇంఛార్జి సర్పంచ్ కృష్ణకుమార్, గొడుగు శంకరయ్య, మేడిపూరి పెద్ద నర్సిములు, గోరంట్ల, రాంకొండ, చెన్నకేశవులు, రామస్వామి, సత్తయ్య, దుర్గయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### యం.బి కన్వెన్షన్ 2024 వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన...

## జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య...



**గద్వాల ప్రతినిధి మే 15 ప్రభాతవార్త :** ఈ నెల మే 16,17,18,19న గద్వాల పట్టణంలోని కేఎస్ పంక్షన్ హాల్లో మిస్బా,ఓలియా,సియోను,యం.బి చర్చిల సహకారంతో జరిగే యం.బి కన్వెన్షన్ 2024 మీటింగ్ కు సంబంధించిన వాల్ పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతులమీదుగా రిలీజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోస్టర్లు మాణిక్యం,అబ్రహం,విజయ భూషణ్,ప్రబుదాసు,రవి ప్రకాష్,భాస్కర్,శాస్త్రి,అజయ్,మన్యం తదితరులు ఉన్నారు.

### కొతులగిద్ది గ్రామంలో

## శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ, శ్రీశ్రీ ఈదమ్మ అవ్వ జాతర..

### జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి..



**గద్వాల ప్రతినిధి మే 15 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల్ జిల్లా నియోజకవర్గ ధరూర్ మండలం కోతులగిద్దె గ్రామంలో శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ,శ్రీశ్రీ ఈదమ్మ అవ్వ జాతర సందర్భంగా బండ్ల చంద్రశేఖర్ రెడ్డి కి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా శాలువాతో సన్మానించడం ఆ తరువాత ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరి వెంట రమేష్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,కృష్ణ రెడ్డి,కోతులగిద్దె గ్రామస్తులు కరెప్ప,శ్రీనివాసరావు రంగన్న ,గోవిందు,విరుబాబు,పిబి తిమ్మప్ప,జాన్,రంగస్వామి ,ధరూర్ మండల్ నాయకులు కోతులగిద్దె గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధబలగాల అధికారులకు సత్కారం..

### వనపర్తి జిల్లా ఎస్పీ రక్షత కె మూర్తి



**వనపర్తి ప్రతినిధి మే 15 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించి తిరిగి పశ్చిమ బెంగాల్ కు వెళ్తున్న కేంద్ర సాయుధ బలగాలకు చెందిన అధికారులను వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఐపిఎస్ బుధవారం రోజున ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధబలగాలు సమన్వయం కల్పి పనిచేయడం ద్వారా ఎలాంటి సంఘటన జరగకుండా పూర్తిస్థాయిలో ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించబడ్డాయని, ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించడంలో బందోబస్తు విధులు నిర్వహించిన ఐటిబిపి అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందించారు.ఎస్పీ సత్కరించి వారిలో రాము కుమార్ మండల్ ,ఎసి/సిసిడి ఐటిబిపి ,చంద్ర కాంట బిస్వాస్,ఇంటలిజెన్స్,ఐటిబిపి,పి.వి స్వామీ ,క్వార్టర్ మాస్టర్‌లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ విరారెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

### డిగ్రీ అడ్మిషన్ల కొరకై

## దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు..

**వనపర్తి ప్రతినిధి మే 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ ,తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థిని,విద్యార్థులందరూ డిగ్రిలో ప్రవేశాల కొరకై దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనవని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ,వనపర్తి జిల్లా దోస్త్ అడ్మిషన్ల కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వనపర్తి జిల్లాలోని విద్యార్థులందరూ ఇట్టి సహాయక కేంద్ర వసతిని వినియోగించుకొని,ఎలాంటి సాంకేతిక సమస్యలు గానీ ఇతర సమస్యలు గానీ తలెత్తినట్లయితే 9100660 940, 9491167549, 9490000670లకు సంప్రదించగలరని పేర్కొన్నారు.మొదటి విడత వెబ్ ఆప్షన్లు మే 20 ప్రారంభమవుతాయని,మొదటి విడత సీట్ల కేటాయింపు వివిధ కళాశాలకు జూన్ 6న నుండి,మూడవ విడత జూన్ 19 నుండి ఉంటాయని ,జులై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.కావున విద్యార్థులందరూ ఇట్టి సదుపాయాన్ని వినియోగించుకోగలరని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వనపర్తి సిబ్బంది తెలియపరిచారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్..!!



**భూత్పూర్,మే 15,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణంలో ఉన్న సోనం సీడ్స్ ఎండి ఖాదర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ముడా డైరెక్టర్ మూస సాయిలు,మున్సిపల్ కోప్షన్ సభ్యుడు అజీజ్‌తో పాటు నాయకులు మేకల సత్యనారా యణ,ఆగిరి సత్యం,ఆగిరి వెంకటేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

### నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై

# చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

**గద్వాల ప్రతినిధి మే 15 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ శివకుమార్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో గురుకుల నవోదయ కోచింగ్ పేరుతో కొన్ని కోచింగ్ సెంటర్లను నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. వీటిలో కొన్ని కోచింగ్ సెంటర్లు ప్రైవేటుగా వసతి గృహాలు కూడా నడుపుతున్నారని అన్నారు. ఈ కోచింగ్ సెంటర్లలో ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలలను నిర్వహిస్తున్న రీతిలో నడుపుతున్నామని అన్నారు. ఫీజులు సైతం ఇష్టారీతిలో వసూలు చేస్తున్నారని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ చేసిన సూచనలను సైతం పట్టించుకోకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి దనార్జన ధ్యేయంగా, సమయపాలన లేకుండా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయని అన్నారు. కొన్ని కోచింగ్ సెంటర్లు గతంలో జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మక్కయి విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకున్నా కోచింగ్ సెంటర్లో కోచింగ్ ఒకవైపు నడిపిస్తూ మరోవైపు విద్యా సంవత్సరం కూడా పూర్తి చేసినట్లు సర్టిఫికెట్లు ఇచ్చారనే ఆరోపణలపై సైతం సమగ్ర విచారణకు డిమాండు చేశారు. విద్యా సంవత్సరం నడుస్తున్న సందర్భంగానే నిరంతరం తరగతులు పేరుతో ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు తీవ్ర మానసిక సంఘర్షణకు గురవుతుంటారని, అటువంటిది వేసవిలో సైతం తరగతులు నిర్వహించడం అంటే విద్యార్థులు శారీరక, మానసిక ఒత్తిడికి గురి చేయడమే అని అన్నారు. కావున జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ తోపాటు జిల్లాలోని వివిధ మండలాల్లో ఎక్కడెక్కడ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారో సమగ్ర దర్యాప్తు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాల యజమానులపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి శాఖపరమైన చర్యలకు డిమాండు చేస్తామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత కలిగి ఉండాలి..




మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి, ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 15 ప్రభాతవార్త :** మానవ జీవితంలో ఆధ్యాత్మికత కలిగి ఉన్నవారే అన్నింటా విజయం సాధిస్తారని వేద పండితులు తెలిపారు. ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ శేషదాసుల సన్నిధానం,బృందావనంకట్ట దగ్గర శ్రీశేష దాసుల మధ్య ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీ పవమాన హోమం వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం శేషదాసుల ఉత్సవ విగ్రహంతో రథోత్సవాన్ని దేవాలయం నుండి కట్ట వరకు భక్తుల భజన కోలాటాల మధ్య నిర్వహించారు.ఈసందర్భంగా పండితుల ప్రవచనాలతో భక్తులు భక్తితో పరవశించిపోయారు. అనంతరం సాయంత్రం దాసవాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిశిలాక్షేత్రం మహత్యం,శ్రీ శేషదాసుల చరిత్రను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేషదాస సేవా ట్రస్టు దీరేంద్రదాస్, శేషగిరిరావు, రాఘవేంద్రదాసు, విష్ణు, దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, భీమసేనచారి, అరవిందరావు, మోహన్‌రావు, గట్టు శ్రీధర్‌రావు, చంద్రశేఖరరావు, నాగరాజు శర్మ పలు ప్రాంతాల భక్తులు హాజరయ్యారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారితో యూనిసెఫ్ అధికారులు..



జిల్లా వైద్యశాఖాధికారితో సమావేశమైన యూనిసెఫ్ అధికారుల బృందం

**గద్వాల్ ప్రతినిధి మే 15 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి యూనిసెఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి మిస్ స్మ్రాన్, స్టేట్ టీం వారు సౌజన్య, రవి నాయుడు, కి జిల్లా వైద్య శాఖ అధికారి డా.శశికళ పూలబోకేతో ఆహ్వానం పలికారు. అనిమీయ ముక్త్ భారత్ గురించి పలు సబ్ సెంటర్‌లను సందర్శించారు. ముఖ్యంగా ఎనిమీయా ముక్త్ భారత్ ప్రోగ్రాం సమీక్షించుటకు గాను జమ్మిచేడ్, ధరూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో ఆరు నెలల నుండి 49 సంవత్సరముల వరకు వారిలో రక్తహీనత రాకుండా ఐరన్ పోలిక్ యాసిడ్ సప్లిమెంట్ ఎలా వాడుతున్నారని ఆరాతీశారు. అనగా ఐఎఫ్ఏ టాబ్లెట్లు, ఐఎఫ్ఏ సిరప్‌లను నులుపురుగుల మాత్రలు ఆల్మండజోల్ మాత్రలు ఎలా వాడుతున్నారు. అనే దిశగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లను అంగన్‌వాడి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా.స్రవంతి, డా.రాజు మెడికల్ ఆఫీసర్ డా.ఏంజెల్ ఎంపిహెచ్ఈఓ రవీందర్, సూపర్‌వైజర్ విజయ్ భాస్కర్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, మక్సుద్, ఏఎన్ఎం కవిత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నడిబొడ్డున చిర్ల విష్ణుసాగర్ కి ఘన సన్మానం



ఘన సన్మానం చేస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్,జాజుల శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి మే 15 ప్రభాతవార్త :** గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం పరిధిలో జరిగిన శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల వేడుకలలో హైదరాబాద్ నుండి భద్రాచల శ్రీరాములోరి సన్నిధికి పాదయాత్ర వెళ్లిన చీర్ల విష్ణు సగరకి గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర,ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సగర కోశాధికారి దిండి రామస్వామి సగర ఘనంగా సత్కరించారు.గత నెల 17 వ తేదీన శ్రీ శ్రీరామనవమిని పురస్కరించుకొని రాములోరి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించుటకు హైదరాబాద్ కర్మన్ఘాట్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నుండి బయలుదేరిన సగర సంఘ బృందం లో శ్రీ విష్ణు సగర ముఖ్యులుగా ఉండడం విశేషం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఒకే ఒక్క వ్యక్తి చీర్ల విష్ణు సగర పాల్గొనడం గొప్ప విశేషం ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన డీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్,జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాసు గౌడ్ చేతుల మీదుగా చీర్ల విష్ణు సగర షీల్డ్ అందించి ఘనంగా సత్కరించడం జరిగింది.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పోస్టర్ విడుదల



బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**మాగనూరు, మే 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మాగనూరులో జరిగే శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా పోస్టర్ విడుదల చేయడం జరిగింది. 21.05.2024 మంగళవారం రోజు పల్లకిసేవ జాతర ప్రారంభం అవుతుంది. 22.05.2024 బుధవారం గంధ లేపనం,హోమం, 23.05.2024 గురువారం ఉదయం 5.20 గం.ల నుండి ప్రభోత్సవం స్వామివారి కళ్యాణోత్సవం, గంటజోతులు ప్రారంభించడం జరుగుతుంది. ఆరోజు రాత్రి 9 గం.ల ఉండి రెట్టప్పట్లు నిర్వహించి24.05.2024 శుక్రవారం తెల్లవారుజామున 5 గం.లకు రథోత్సవం నిర్వహించి సాయంత్రం 5 గం.లకు పాలవుట్లు 254 శనివారం ఉదయం 10 గం.లకు గరుడ వాహనసేవ సాయంత్రం శేషవాహన సేవ, హనుమాన్ వాహనం నిర్వహిస్తున్నట్లు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటి ఆంజనేయులు, బాలరాజు, వాకిటి వావి దండు సత్యప్ప, వాకిటి శ్రీనివాసులు, పూలరాము పాల్గొన్నారు.

## ఆర్‌పీఎల్ క్రికెట్ విజేత ఎస్‌వీ-11 ఫైటర్స్



విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 15 ప్రభాతవార్త:**మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గత 10 రోజుల నుంచి నిర్వహించిన ఆర్‌పీఎల్ క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. క్రికెట్ పోటీల్లో విజేతగా ఎస్‌వీ-11 ఫైటర్స్ నిలువగా, ద్వితీయ స్థానంలో గోకమల్ల ఫైటర్స్ నిలిచారు. ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు జరుగగా ఎస్‌వీ-11 ఫైటర్స్ విజేతగా నిలిచింది. విజేతలకు బహుమతులను ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు రాధకిషన్‌గౌడ్, గోకమల్ల రాజులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు కృంగిపోకుండా మరింత తర్ఫీదు పొంది మరింత రాణించాలన్నారు. కార్యక్రమంలో జంగిలి ఆనంద్, తిరుపతిరెడ్డి, పర్వతాలు, బాలకృష్ణ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 15 ప్రభాతవార్త :** గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎస్టీ అభ్యర్థుల నుంచి నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్కీం కోసం అర్హుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానించింది. 2024,25 సంవత్సరానికి సంబంధించి స్కాలర్‌షిప్ పొందాలనుకునే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మాస్టర్స్ పిహెచ్‌డి పోస్టు, డాక్టోరల్ రీసర్చ్ ప్రోగ్రాముల్లో విదేశాలలో విద్యనభ్యసించాలనుకున్న ఎంపిక కాబడిన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందజేస్తుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## 90వ రోజు కొనసాగుతున్న దీక్ష..

**రేవల్లి మే 15 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం శ్రీ ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరాయిపాకుల, కొంకలపల్లి 2015 లో ముంపునకు గురయింది. కొందరికి పునరావాసం డబ్బులు రాలేదు. ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు. 90 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 90వ రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు. దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించమని అన్నారు. నెలలు గడుస్తున్నా మాకు పునరావాసం డబ్బులు మరియు కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు. ఒక టోకెన్ నెంబర్ ఇచ్చారు. కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును ఖాతాలో జమ చేయలేదని అన్నారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాడు.

### పియు పరిధిలో డిగ్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మహబూబ్‌నగర్, మే 15 ప్రభాతవార్త :** పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని బిఎ, బికాం, బిఎస్సీ, బిబిఏ, బిఎ (ఎఎల్), బిఎస్‌డబ్ల్యు కోర్సులకు సంబంధించి రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలతో పాటు ఐదవ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల షెడ్యూలు, పియు పరీక్షల నిర్వహణ అధికారులు విడుదల చేశారు. ఇందులో భాగంగా సెకండ్ సెమిస్టర్ పరీక్షలను 20,575 మంది విద్యార్థులు, నాలుగో సెమిస్టర్ 160,92 మంది, ఐదో సెమిస్టర్ 2,216 మంది, ఆరో సెమిస్టర్ పరీక్షలు 13,751 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు అధికారులువెల్లడించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సిట్టింగ్ స్క్వాడ్, చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు తెలిపారు. టైం టేబుల్ ఇతర వివరాలకు సంబంధించి పాలమూరు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**మిడ్జిల్, మే 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వాడాల గ్రామంలో గతకొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం పాపకంటి కృష్ణమ్మ మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకుని జివికె ట్రస్టు గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి గడ్డల విజయ్‌కుమార్ స్వచ్ఛందంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం పేద కుటుంబాలకు అండగా ఉంటారని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మమని వారన్నారు. మృతురాలికి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నేనున్నానంటే భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాదారం మల్లయ్య, మంగలి రమేష్, నీజరు, ఎండి సాదిక్, షోలే మల్లయ్య, చిట్బాజీ, ఘోర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరా పార్కుని పట్టించుకోని

## మున్సిపల్ అధికారులు..



అపరిశుభ్రంగా మారిన ఇందిరా పార్కు

**వనపర్తి ప్రతినిధి మే 15 ప్రభాతవార్త:**వనపర్తి పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఇందిరా పార్కు నందు ప్రతి రోజు అవసరాల నిమిత్తం చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజలు, స్థానికులు, కాస్త సేద తీరుట కొరకు పార్కులో కూర్చోవాలంటే చెత్త చెదారంతో అపరిశుభ్రంగా ఉన్నందు వలన, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి పట్టణ మున్సిపల్ అధికారులు అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను చెత్త చెదారాన్ని శుభ్రపరిచే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయనైనది.

## ఆత్మకూరులో కాంగ్రెస్ ఆదిపత్యం కొనసాగేనా..

**ఆత్మకూరు మే 15 ప్రభాతవార్త :** గత సంవత్సరం నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మకూరు అమరచింత మండలాల నుండి దాదాపు 5వేల ఓట్లకు పైబడి మెజారిటి సాధించిన అధికారి కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిపత్యం కొనసాగించి పట్టు నిలుపుకుంటుందా అంటూ పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మకూరు మండలం నుండి 200700 ఓట్లకు పైబడి కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించగా అమరచింత మండలం నుండి 3000 ఓట్లకు పైబడి ఆదిత్యాన్ని కొనసాగించింది గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో ఆదిత్యని కట్టబెట్టారు ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం రాష్ట్ర ప్రభుత్వ గ్యారేంటీలతో సంబంధం లేకుండా కేవలం మోడీ ఫోబియా ద్వారా బిజెపి తనకు ప్రతిస్థాయిలో ఆదిక్యమ్ లభిస్తుందని ధీమాను వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా బిజెపి టిఆర్ఎస్ పార్టీలో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూర్చేందుకు విశ్వప్రయాత్నాలు కొనసాగించాయని కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.ఏది ఏమైనప్పటికి గడచిన ఆరు నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యం కొనసాగుతుందా లేదా అనే విషయంపై పలువురు విశేషంగా చర్చించుకుంటున్నారు ఇదిలా ఉండగా మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కల్లుగీత పారిశ్రామిక విభాగం రాష్ట్ర చైర్మన్ నాగరాజుగౌడ్ తదితరులతో పాటుగా గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచి 45 వేల ఓట్లకు పైబడి సాధించిన మాదిరెడ్డి జలంధర్ రెడ్డి లోక్‌సభ ఎన్నికలకు 15 రోజుల ముందు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో ఆదిత్యాన్ని కొనసాగించగలుగుతామని కాంగ్రెస్ నేతలు భీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఉమ్మడి ఆత్మకూరు మండలంలో మాత్రం అధికార కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య పోటీ తీవ్రస్థాయిలో నెలకొన్న నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ అసేంబ్లీ ఎన్నికల్లో సాధించిన మెజార్టీని నిలుపుకుంటూ లేదా మోడీ ఫోబియాతో బిజెపి ఆస్థానాన్ని ఆక్రమిస్తుందా అంటూ పలువురు సీనియర్ రాజకీయ నాయకులు సైతం చర్చించుకోవడం విశేషం.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు : సిఐ సీతయ్య


నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకున్న దృశ్యం

**చిక్కడపల్లి, మే 15 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలకు విరుద్దంగా తిరుగుతున్న ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించ బోతున్నట్లు చిక్కడపల్లి పోలిసుస్టేషన్ ఇన్స్పెక్టర్ ఏరుకొండ సీత య్య అన్నారు. బుధవారం నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న ద్విచక్రవాహనాలను పట్టుకున్న వాహనచోదకులపై కేసులు నమో దు చేసిన సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ప్రజలందరు వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్తో వాహనాలను నడ పాలనానరు. నెంబరుప్లేట్ లేకుండా వాహనాలను నడిపితే చట్టప రమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక ఎస్ఐలు నాగరా జు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ నృత్యకళాకారిణి 'స్నేహారాంచందర్కు ప్రతిష్టాత్మక 'మహాబలి' పురస్కారం



ప్రతిష్టాత్మక 'మహాబలి' పురస్కారాన్ని రాజు డాక్టర్ అరివేదకర్ణ నుండి అందుకున్న ప్రముఖ నృత్యకళాకారిణి 'స్నేహారాంచందర్

**చిక్కడపల్లి, మే 15 ప్రభాతవార్త:**
నగరానికి చెందదిన ప్రముఖ నృత్యకళాకారిణి 'స్నేహారాంచందర్కు సాంస్కృతిక, సేవారంగాలకు చెందిన విశేషసేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక 'మహాబలి' పురస్కారం లభించింది. ఇండోనేసియా లోని బాలి విశ్వవిద్యాలయంలో సంగమం గ్లోబల్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్, బాలి విశ్వవిద్యాలయం సంయుక్త నిర్వహించిన 'నృత్యోత్సవం'లో స్నేహారాంచందర్కు ఈ పురస్కా రాన్ని బాలికి చెందిన రాజు(కింగ్) డాక్టర్ అరివేదకర్ణ చేతులమీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక సంస్థల ప్రతినిధులు నవీన్ మేఘవాల్, డాక్టర్ ఎన్.పంచనాథమ్ తదితరులు పాల్గొ న్నారు. స్నేహారాంచందర్ తన శిష్యురాళ్ళు లక్ష్మీసాత్విక, శృతికీ ర్తన, సాయి అక్షయలతో ఇండోనేషియా పర్యటించి అక్కడ నృత్యో త్సవంలో 'ఉబుద్'లోని సరస్వతి దేవాలయంలో నృత్య ప్రదర్శన ఇ చ్చారు. స్నేహారాంచందర్ భారతదేశంలో లెప్రా సొసైటీకి రాయబారి గా ఉండి సేవా కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొంటున్నారు.

## ఫైర్, భారీ వర్షాల నుండి అప్రమత్తంగా ఉండాలి

**-ఏజెన్సీ రెస్కి టీం ఆధ్వర్యంలో అవగాహన**



**అత్తాపూర్ మే15,ప్రభాతవార్త :** ఫైర్,భారీ వర్షాలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏజెన్సీ రెస్కి టీం సభ్యులు పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని ఉడం గడ్డలోని జిహెచ్ఎంసి గ్రౌండ్లో ఏజెన్సీ రెస్కి టీం ఆధ్వర్యంలో వాకర్స్కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఫైర్, భారీ వర్షం,ఈదురు గాలీలు వంటివి సంభవించినప్పుటు ఎలాంటి చర్య లు తీసుకోవాలని ప్రమాదాల నుండి ఎలా తప్పించుకోవాలని పలు సూచనలను వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి : కొంతం దీపిక

**-పాఠశాల అభివృద్ధికి రూ.14.50 నిధులు మంజూరు**


రైల్ నిలయం అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న ఉప కార్పోరేటర్ కొంతం దీపిక, ఉప విద్యాశాఖ అధికారి బాలు నాయక్

**కంటోన్మెంట్,మే 15 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడంతో పాటు పాఠశాలల్లో మంచినీరు, టాయిలెట్స్, ఫర్నిచర్ వంటి మౌళిక సదు పాయాలు మెరుగుపర్చాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక విద్యా శాఖ అధికారులకు సూచించారు. బుధవారం మోండా డివిజన్లోని అంబేద్కర్నగర్లో ఉన్న ప్రభుత్వపాఠశాలను హైద రాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారి మధన్ మోహన్, ఉప విద్యా శాఖ అధికారి బాలునాయక్తో కలిసి పర్యటించారు. పాఠశాలలో మంచినీరు, టాయిలెట్స్, అపరిశుభ్రంగా లేక పోవ డంతో విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా రావడం లేదని స్థాని కులు వారి దృష్టికి తెచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశా లలో నెలకొన్న సమస్యలను త్వరితగతిని పరిష్కరించి విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు వచ్చే విధంగా టీచర్లు, ఫేరెన్స్ కమిటీ ప్రత్యే క చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు చక్కడి విద్యా బోధన అందించేందుకు అనుభవాజ్ఞులైన టీచర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు సక్రమంగా రావాలన్నారు. అంబేద్కర్లో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపా యాలు మెరుగుపర్చేందుకు రూ. 14.50 నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారు. జూన్ 12లోపు పెండింగ్ పనులను పూర్తిచేయా లని అధికారులకు ససూచించారు. ఈ కార్యక్రమంలో మారేడ్పల్లి జోన్ ఉప విద్యా శాఖ అధికారి బాలు నాయక్, బస్తీ నాయకులు రౌతు రాజయ్య, చిన్న వీరయ్య, లక్ష్మి, పుష్పలత, నరేష్,అంగన్వాడి టీచ ర్స్ రేణుక పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు...

**నిజాంపేట్, మే 15, ప్రభాతవార్త :** కొత్త సర్వీస్ కనెక్షన్ల నిర్వహణ పనుల కోసం 33/11 కెవి భాదుర్పల్లి సబ్స్టేషన్ నుండి వెలువడే 11కెవి ఐడిఏ 2 ఫీడర్లో నేడు ఉదయం 7 గంటల నుండి 7:30 గంటల వరకు జ్యోతి మిల్క్ సెంటర్, గాయత్రి గ్రానైట్ పరిశ్రమ, ఫ్లోరా పాలిమర్ పరిశ్రమ, డైమండ్ టూల్స్, మీనాక్షి ఫార్మా మొ దలైన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడు తుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని బౌరంపేట ఏఈ బి.సాయికిరణ్ కోరారు.

# రాళ్లుకొట్టేటోడి కడుపు కొడతారా!

## కాంట్రాక్టర్పై తక్షణమే చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


విద్యుత్ సబ్స్టేషన్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ,మే 15, ప్రభాతవార్త** రెక్కాడితేగాని డొక్కాడని దుస్థితి వారిది. కాయకష్టం చేసుకుని రాళ్ల కొట్టే వారిని మోసం చేసిన ట్రాన్స్కో కన్స్ట్రక్షన్ ఆధీనంలో పనిచేసే సబ్ కాంట్రాక్టర్పై సత్వరమే చర్యలు తీసుకోవాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నం దిగామ మండలం చేగూరు గ్రామ పరిధిలోని 220 కేవి విద్యుత్ సబ్స్టేష న్ను సందర్శించి అక్కడి నిర్మాణాలను పరిశీలించారు. ఈ ట్రాన్స్కో విద్యుత్ కన్స్ట్రక్షన్ నిర్మాణపనులను రామెటీరియల్ వేయించుకుని వడ్డే శ్రీను బాధి తుడికి డబ్బులు ఏగగొట్టిన ట్రాన్స్కో సబ్ కాంట్రాక్టర్పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో కన్స్ట్రక్షన్ ఏడీ కృష్ణయ్యతో మాట్లాడారు. చేసిన కష్టా నికి రామెటీరియల్ వేసిన పాపానికి డబ్బులు అడిగిన బాధితులకు చెల్లని చెక్కులు ఇచ్చిన కంట్రాక్టర్పై చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం జరిగే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంది గామ ఏడీ రవీందర్ ఉమ్మడి మండలాలల మాజీ ఎంపిపి ఏం శివశంకర్ గౌడ్ ఎంటిటిసిలు కొమ్ము కృష్ణ చంద్రపాల్ రెడ్డి దేపల్లె కుమారస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ బుయ్యని వీరేందర్గౌడ్ నీరటి రవీందర్ సాములయ్య వడ్డే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

**-పాలక, ప్రతిపక్షాలు రాష్ట్రాభివృద్ధిపైన దృష్టిపెట్టాలి**

**-కొత్త, కొత్త ప్రణాళికలు చేపట్టాలి**

**-అన్నమో రామచంద్ర ప్రభు అనే దుస్థితి తీసుకురావద్దు**

**-బంగారు తెలంగాణ కల సాకారం చేయాలి**

**సైఫాబాద్, మే 15 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో లోక్సభ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిం చడంలో దృష్టి కేంద్రీకరించాలని పేద, మధ్య తరగతి ప్రజలు డిమాండ్ చేస్తు న్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు తదితర ఖర్చు లతో ప్రజల జీవనం దుర్భరంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చిరు ఉద్యోగులు, అసంఘిటిత కార్మికులు సంపాదన కాస్త నిత్యావసర వస్తు వులు కొనుగోలు, ఇంటి అద్దెలు చెల్లింపులకే సరిపోతే రాబోయే విద్యా సంవ త్సరంలో పిల్లలను సూల్స్, కళాశాలలో ఎలా చెర్పించాలో తెలియడం లేదని వారు తలలు పట్టుకుని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాన్ని, నిరక్ష్య రాస్యతను అసరాగ చేసుకుని దుకాణం దారులు ఇష్టం వచ్చినట్లుగా రేట్లును పెంచి వేస్తున్నారని ఆరోపించారు. గతంలో ధరల పట్టికలను దుకాణం దారులు బోర్డులపైన రాసేవారని, ప్రస్తుతం ఏ షాపులో చూసినా బోర్డులు పెట్టడంలేదన్నారు. దుకాణాలపైన విజిలెన్స్ అధికారలు దాడులు చేసేవారని, ప్రస్తుతం అలాంటివి కనుమరుగైనాయని, చివరకి సులబ్ కాంప్లెక్స్లు కూడా దోపిడీకి పాల్పడ్డాయని, మూత్రానికి 10 రూపాయలు, టాయిలెట్కు 20 రూపాయలు వసూలు చేస్తున్నారంటే ప్రజలు పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలని వారు పాలకులకు విజ్ఞప్తి చేశారు. పండ్లు ధరలు అకాశా నికి ఎగబాకాయని, సామన్య, మధ్య తరగతి ప్రజలు పండ్లు కొనుగోలు చేసే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగుల పరిస్థితి దినదిన గం డం నూరేళ్ళు ఆయుష్లాగా మారిందని మరోక ప్రక్క విద్యావంతులైన నిరు ద్యోగుల బాధలు వర్ణాతీతంగా ఉన్నాయి. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిప క్షాలు రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధిపైన, ప్రజల సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించాలని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్త, కొత్త ప్రణాళికలు రూపొందించాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెద్ద ఎత్తున కల్పించాలని, పెరిగిన ధరలను తగ్గించడానికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని, బంగారు తెలంగాణ కలను సాకారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో మధ్యతరగతి ప్రజ లు పేదలుగా, నిరుపేదలు కడు పేదలుగా, విద్యావంతులు మరింతగా నిరు ద్యోగులు మారి అన్నమో రామచంద్రప్రభు అనే పరిస్థితి ఏర్పడుతుందోమేనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తినడానికి తిండిలేక పాకిస్తాన్, శ్రీలంక దేశాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చరాదని వారు విజ్ఞప్తి చేశారు.

## సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్స్..



విద్యార్థులతో వైస్ ఛైర్పర్సన్ రాణి రుద్రమదేవి

**నిజాంపేట్, మే 15, ప్రభాతవార్త**
సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్స్ 496/500 మార్కులతో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి ర్యాంక్ సాధించి, మరోసారి తన సత్తా చాటింది. 500 మార్కులకు గానూ అత్యధికంగా పి. వైష్ణవి (496), కె.సాయితేజో అరుణిమ (496), ప్రణవ్ రామ్ మనోహర్ (493), సోనీ సార్థక్ (491), జి.హార్థిక (490) మార్కులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి ముగ్గురిలో ఒకరు 95శాతం పైగా మార్కులు సాధించగా, 380మంది విద్యార్థులు 80శాతం ఆపైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా నిజాంపేటలోని విజ్ఞాన్ స్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజ్ఞాన విద్యా సంస్థల వైస్ ఛైర్పర్సన్ రాణి రుద్రమదేవి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ప్రణాళిక బద్ధమైన బోధ న, రివిజనులతోపాటు పిల్లల అవగామన కొరకు బోర్డ్ ఎగ్జామ్స్ కంటే ముం దుగా పూర్తి సిలబస్పై ఎన్నో పరీక్షలు నిర్వహించామని దాని ఫలితంగా సాధా రణ విద్యార్థులు కూడా చాలా సునాయాసంగా ఆత్మవిశ్వాసంతో బోర్డు పరీ క్షలను బాగా రాసి ఉత్తమ ఫలితాలను సాధించగలిగారని అన్నారు. దేశం మొ త్తం మీద నాల్గవ ర్యాంక్ పొందటమే కాకుండా, తెలంగాణ రాష్ట్రంలోనే ఒకే సంస్థ నుండి 496, 493, 491, 490 వంటి అత్యధిక మార్కులు సాధిం చిన ఏకైక విద్యా సంస్థ విజ్ఞాన్ అని తెలిపారు. మార్కులే కాకుండా భవిష్య త్తులో ఏ రంగంలోనైనా రాణించటానికి అవసరమైన వ్యక్తిత్వ వికాసం క్రీడా సాంస్రుతిక కార్యక్రమాల్లో తగిన శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం నిజాం పేట బ్రాంచ్ ప్రిన్సిపల్ పద్మజ మాట్లాడుతూ ప్రతి ఒక్క టీచర్ యొక్క కృషికి ఈ ఫలితాలు నిదర్శనమి అన్నారు. ఎన్ని పనుల్లో నిమగ్నమైనప్పటికీ వైస్ ఛైర్పర్సన్ రాణి రుద్రమదేవి ఎప్పటికప్పుడు విద్యార్థుల పురోగతిని పర్యవేక్షి స్తూ, టీచర్లకి తగిన సూచనలు ఇస్తూ వారిని ప్రోత్సహించటం వల్లనే ఈ అ ద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయు ల పర్యవేక్షణలో విద్యార్థుల నిరంతర కృషివల్ల ప్రతి ఒక్కరు తమ సామ ర్థ్యానికి మించి ఫలితాలు సాధించారన్నారు. తమకు సంపూర్ణ సహకారం అం దించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న విలువలు ముమ్ముందు జీవితంలో కూడా కొనసాగించాలని విద్యార్థులకు హితవు పలికారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను కృ తజ్ఞతాపూర్వకంగా శాలువాలతో సత్కరించారు.

# రసరమ్యం-జనరంజకం శ్రీకృష్ణరాయబారం పద్యనాటకం


శ్రీకృష్ణరాయబారం పద్యనాటకంలో ఒక దృశ్యం

**నాంపల్లి, మే 15 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర చలనచిత్రరంగ అభివృద్ధి సంస్థ సహకారంతో శ్రీభాస్కర కళా సామ్రాజ్యం ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయం బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని శ్రీకృష్ణరాయబారం పద్యనాటకం ఆద్యంతం రసరమ్యంగా జనరంజ కంగా ప్రదర్శింపబడింది. తిరుపతి వెంకటకవులు రచన, కె.వెంకటకృష్ణ శ్రీకృష్ణ పాత్రలో, కృష్ణమూర్తి దుర్యోధనుడుగా, కర్ణుడుగా మల్లాది వెంకట రమణ, విదురుడుగా పొత్తూరి సుబ్బారావు, పి.సావిత్రి గాంధారిగా, ధృతరా ష్ట్రుడుగా, వెంకటరమణ గురుస్వామి, ద్రోణుడుగా గోపాలకృష్ణ, భాస్కర్ భీష్ముడుగా ముఖ్యపాత్రల్లో తమ మధుర కంఠస్వరంతో పద్యాలను ఆలపించి, నామచంద్రబాబునాయుడు సుమధుర సంగీతంతో ప్రేక్షకులను అలరించారు. దేవాలయం ఫౌండర్ ఛైర్మన్ చంద్రశేఖరరావు, అడ్వకేట్ రామకృష్ణ, వల్లూరి శ్రీనివాసరావు, రామకృష్ణశాస్త్రి, లక్ష్మీనారాయణశర్మ, చాగంటి సాయిలక్ష్మి తది తరులు కళాకారులను ఘనంగా సత్కరించారు. పద్యనాటకానికి ముందు గా యకుల అన్నమాచార్య కీర్తనలు, శాస్త్రీయ నృత్యప్రదర్శనలు అశేషప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

## ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్రెడ్డి, జగదీష్గౌడ్లను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు


రంజిత్రెడ్డి, జగదీష్గౌడ్లను కలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కెపిహెచ్బి కాలనీ, మే 15, ప్రభాతవార్త**
పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్రెడ్డిని, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వ ర్గౌడ్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిశా రు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**కొంపల్లి, మే 15, ప్రభాతవార్త :** దూల పల్లి సబ్స్టేషన్ మెయింటెనెన్స్, క్యాపిట ల్ వర్క్ కారణంగా 11కెవి దూలపల్లి ఫీడర్ ప్రాంతాల్లో నేడు ఉదయం 6 గంటల నుండి 6:30 గంటల వరకు దూలపల్లి గ్రామం, అశోక్ అలా మా న్సన్ ఫేస్ 1, సెయింట్ మార్టిన్స్ కళా శాల రోడ్డు అలాగే 11కెవి కొంపల్లి ఫీడ ర్ కొంపల్లి సబ్స్టేషన్ నుండి ఉదయం 7 గంట ల నుండి 7:30 గంటల వరకు కేంద్ర ఉద్యానవనం, కు మ్మరబస్తీ, ఆంధ్రబస్తీ, మున్సిపల్ కార్యాలయం, 11కెవి జిబిఆర్ ఫీడర్ నందు ఉదయం 8 గంటల నుండి 8:30 గంటల వర కు, 33/11 కెవి పేట్ బషీరా బాగ్ ఎస్ ఎస్లోని పిఎస్ఆర్ కన్వెన్షన్ రోడ్, రిలి యన్స్ పెట్రోల్ బంక్, సయ్యద్ నగర్, ప్రదైజ్ రోడ్, టొకాబో కంపెనీ రోడ్, జిబిఆర్ కల్చరల్ క్లబ్ ప్రాం తాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాల ని టిఎస్ ఎస్పిడిసిఎల్ ఏఈ వినాయక రాథోడ్ పేర్కొన్నారు.

## కళాకారులను గోపాలక్రిష్ణ ప్రోత్సహించడం అభినందనీయం : శోభారాణి


గోపాలక్రిష్ణ అధ్వర్యంలో యాత్రలకు బయలుదేరుతున్న కళాకారులు

**పెద్దేముల్, మే 15, ప్రభాతవార్త:** కనుమరుగవుతున్న నేటి తరుణంలో వీధి నాటకాలతో పాటు అందులో ఆయా పాత్రలు పోషించిన కళాకా రులను గోపా లక్రిష్ణ ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి అన్నారు. గత వారం రోజుల క్రితం పెద్దేముల్ మం డల కేంద్రంలో శివభక్త శిరియాళ అనే వీది నాటకం ప్రదర్శించారు. అట్టి వీధి నాటకంలో ఆయా పాత్రలు పోషిం చిన సుమారు 25 మందికళాకా రులను పెద్దేముల్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ యువనాయకులు కోహీర్ గోపాలక్రిష్ణ అధ్వర్యంలో తిరుపతి, శ్రీశైలం, మహనంది యాత్రలకు బుదవారం బయలు దేరారు. ఈ సం దర్భంగా శోబారాణి మాట్లాడుతూ కళలను, కళాకారులను ప్రోత్స హించి వారిని మరింత ఉత్తేజ పరుస్తున్న గోపాలక్రిష్ణ అభినంద నీయులని కొనియాడారు. వీధి నాటకాల వల్ల స్నేహ సంబందాలతో పాటు గ్రామాలలో భక్తి భావన పెంపొందే అవకాశం ఉందని అన్నారు. కళాకా రుల కు తనవంతు సహకారం అందిస్తు వారిని ప్రోత్సహించడం ఎంతో అభినం దనీయమని, అందుకు గోపాలక్రిష్ణను ఆదర్శంగా తీసుకొని మరి కొందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను సమీక్షించాలి

**-నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలి**

**-ట్రాన్స్కో,జెన్కో సిఎండీకి విద్యుత్ బిసి,ఓసి ఉద్యోగుల జేఏసీ వినతి**


సిఎండీకి వినతిపత్రం ఇస్తున్న ఛైర్మన్ కుమారస్వామి ,జేఏసీ ప్రతినిధులు

**హైదరాబాద్,మే 15,ప్రభాతవార్త:**
జూన్2 2014 తర్వాత విద్యుత్ సంస్థల్లో కల్పించిన అన్ని పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బిసి ,ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని విద్యుత్ బిసి,ఓసి ఉద్యోగుల ఐక్యకార్యాచరణ సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం జేఏసీ ఛైర్మన్ కోడెపాక కుమారస్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్నగౌడ్, వైస్ ఛైర్మన్ ఆర్,సుధాకర్రెడ్డి, కోకన్వీనర్ భానుప్రకాశ్, విజయ్కుమార్ల ఆధ్వర్యం లోని ప్రతినిధి బృందం ట్రాన్స్కో,జెన్కోసిఎండీ రిజ్వీని కలిసి వినతిపత్రం అందజే సింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో, ఎస్పీడిసిఎల్, ఎన్పీడిసిఎల్ సంస్థల్లో గత ఏడాదిన్నర పాటు ప్రమోషన్లు నిలిపివేశారన్నారు. అదేవిధంగా ప్రత్యక్ష నియామకాల ద్వారా ఫీడర్ పోస్టులకు ఎంపి కైన ఉద్యోగుల సీనియార్టీని మెరిట్ ప్రాతిపధికన నిర్ధారించి ప్రకటించని కారణంగా పదోన్నతులు నిలిచిపోయాయన్నారు. అందువల్ల వేలాది ఉద్యోగులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. గత యాజమాన్యాలు తమ సమస్యలను పరిష్క రించకుండా నాన్చివేత ధోరణి అవలంభించాయని మండిపడ్డారు. అలాగే ఫీడర్ పోస్టుల్లో నేరుగా నియమించబడిన జూనియర్ లైన్మెన్, అసిస్టెంట్ ఇంజనీర్, జూని యర్ ప్లాంట్ అటెండెన్స్, సబ్ ఇంజనీర్లు, జూనియర్ అకౌంట్ ఆఫీసర్స్, జూనియర్ పర్సనల్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, సెక్యూరిటీ గార్డ్, ఫైర్మెన్లు, కెమెస్ట్లీలు తదితర ఉద్యోగాలకు సంబంధించి సీనియారిటీలను మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి ప్రకటించి ఉన్నతపోస్టుల్లో ఖాళీల మేరకు పదోన్నతులు కల్పించాలని సిఎండీని కోరారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలి : శ్రీగణేష్


కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్కు ఆహ్వానపత్రికను అందజేస్తున్న కాంగ్రెస్ నేత రంగ రవిందర్ గుప్త

**కంటోన్మెంట్,మే 15 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 7వ వార్డు లాల్ బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 12వ సెస్ట్ వేడుకలకు కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్. శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత, తెలంగాణ ఉద్య మ నేత రంగ రవిందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గనైజింగ్ ఛైర్మన్గా నియామక పత్రాలు అందుకున్న సత్యం శ్రీరంగం

**కెపిహెచ్బి కాలనీ, మే 15, ప్రభాతవార్త :** జాతీయ త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామన్ సాహ్ని హైదరాబాద్లో జూన్ మొదటి వారంలో జరగబోవు 47వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్షిప్కి ఆర్గనైజింగ్ ఛైర్మన్గా టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగంని నియమించిన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణరాజ్పుత్, కోశాధికారి జమీల్షేక్లు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరకు అంతరాయం..

**నిజాంపేట్, మే 15, ప్రభాతవార్త :**
కొత్త సర్వీస్ కనెక్షన్ల నిర్వహణ పనుల కోసం 33/11కేవీ బౌరంపేట సబ్స్టేషన్ నుండి నేడు ఉదయం 8:30 గంటల నుండి 09 గంటల వరకు 11కేవీ ఏజీఎల్ ఫీడర్లోని పలు ప్రాంతాలు ఎస్బిఐ కాలనీ మొత్తం ప్రాంతం, ఆర్ఆర్ఆర్ వైన్స్ ప్రాంతం, ఎస్ ఆర్ఆర్ హైట్స్ వెంచర్ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడు తుందని, ప్రజలు సహకరించాలని ప్రగతినగర్ విద్యుత్ శాఖ అధికారి ఏఈ డి.సమ్మ య్య విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

## భార్యకు తీవ్రగాయాలు

**బొంరాస్పేట్ ,మే 15, ప్రభాతవార్త** బొంరాస్పేట మండల పరిధిలోని భోజన గడ్డతండా రోడ్డుపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపూర్ తండాకు చెందిన బలరాం అతని భార్య బుజ్జిబాయి కలిసి బైక్పై వెళ్తుండగా భోజన గడ్డతండా రోడ్డుపె ఆగిఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలకు తీవ్రగాయాలయాయి. ఇద్దరిని ఆసుపత్రికి తర లించగా బలరాం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరా బాద్కు తరలించగా మృతి చెందాడు. అతడి భార్య చికిత్స పొందు తుంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేసిన దృశ్యం

**తలకొండపల్లి ,మే 15, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం ఆర్లకుంట తండాలో నేనావత్ లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విష యం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్రెడ్డి తక్షణ సాయంగా 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో డాక్టర్ హేమ్లాల్ మండల ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు రమే ష్ మాజీ సర్పంచ్ ఈశ్వర్ శ్రీరామ్ శీను పాడు వస్య అంజయ్య కా ం గ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు తనకు తానే సాటి..

**ప్రశంసాలు పొందుతున్న ఎంపీపీ మధుసూదన్రెడ్డి**

**కొత్తూర్, మే 15, ప్రభాతవార్త :** ప్రజాసమస్యను పరిష్కరించడమే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎంపీపీ పిన్నింటి మధుసూదన్రెడ్డి. కొత్తూర్ మండలంలోని తిమ్మాపూర్ చేగూర్ రోడ్డు నుండి మల్లాపూర్ వెళ్లే రోడ్డు మధ్యలో పెద్ద ప్రమాకరమైన గుంత ఏర్పడి చాలా ప్రమాదంగా మారింది. దీంతో సమాచారం తెలుసుకున్న ఎంపీ పీ మధుసూ దన్రెడ్డి వెంటనే తన సొంత నిధులతో రోడ్డు మరమ్మతు పనులు చేయించారు. ఇంతటి మంచి కార్యక్రమం చేపట్టిన ఎంపీపీకి ఎంతో మంది ప్రశం సాలు అందుకుంటున్నాడు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించిన వాడే అసలైన నాయకుడని పలువురు అనుకుం టున్నారు. దీనికి నిదర్శనం ఎంపీపీ పిన్నింటి మధుసూదన్రెడ్డి అని ప్రజలు ప్రశాంసాలతో ముంచెత్తారు. ఈకార్యక్ర మం లో నరసింహ్మారెడ్డి, పాపిరెడ్డి, జయేందర్రెడ్డి, మహాత్మారెడ్డి, నరేందర్రెడ్డి, దశరథ్నాయక్, నరేష్నాయక్ తదితరులు ఉన్నారు.


రోడ్డు మరమ్మతుల పనులు చేయిస్తున్న ఎంపీపీ

## జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన బక్రిచెప్యాల విద్యార్థి మీర్జా సపూర

**సిద్దిపేట అర్బన్, మే 15, ప్రభాతవార్త :** కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఎన్ఈపి 2020లో భాగంగా ప్రేరణ కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలోని అన్నిజిల్లాల నుంచి జిల్లాకు ఇద్దరుచొప్పున(ఒక అమ్మాయి, ఒక అబ్బాయి) ఎంపికచేసి గుజరాత్ రాష్ట్రంలోని వాద్‌నగర్‌లో వారం రోజుల పాటు అనుభవ పూర్వక అభ్యాసన విధాన ద్వారా శిక్షణను అందించనున్నారు. అందుకుగానూ జిల్లా స్థాయి ఎంపిక పోటీలను జిల్లా నోడల్ పాఠశాలగా ఉన్న జవహర్ నవోదయ పాఠశాల వర్గల్‌లో గత ఏప్రిల్ 8న నిర్వహించడం జరిగింది. పోటీలలో ప్రభుత్వ, జిల్లాపరిషత్, ప్రైవేటు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, గురుకుల పాఠశాలల నుంచి 9 నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున పాల్గొన్నారు. వివిధ అంశాలలో రెండంచెల పరీక్ష నిర్వహించగా బక్రిచెప్యాల జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి విద్యార్థి మీర్జా సపూర ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు డి.నాగేందర్‌రెడ్డి,గైడ్ టీచర్ పూర్ణచందర్‌రావులు తెలిపారు. సపూరను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## కనువిందు చేస్తున్న అరుదైన 'మే' పుష్పం

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:** అరుదైన మే పుష్పం వికసించి కనువిందు చేస్తున్నది. మే నెలలో మాత్రమే కనిపించే ఈపుష్పం చూపరులను ఎంతగానో ఆకర్షిస్తున్నది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీ నగర్ కాలనీకి చెందిన ఎన్ఎఫ్‌సీ విశ్రాంత ఉద్యోగా మల్లికార్జునరావు ఇంటి ఆవరణలో మే పుష్పాలు బంతి ఆకారంలో ఎర్రటి వర్ణంతో పూసి ఆకట్టుకుంటున్నాయి. మల్లికార్జునరావు ఇంటి పెరట్లో వివిధ రకాలు, పూలు, పండ్ల చెట్లను పెంచుతున్నారు. ప్రతి మే నెలలో ఇక్కడ మే పుష్పాలు వికసించి కనువిందు చేస్తున్నాయి. వేసవికాలంలో చెట్లు, పువ్వులు ఎండకు వాడిపోతూ ఉంటాయి. కానీ మే పువ్వు ఎర్రని బంతిలా అందంగా విరగపూస్తుంది. మల్లికార్జునరావు ఇంట్లో పూసిన మే పుష్పాలను చూడడానికి స్థానికులు వచ్చి సంతోషపడుతున్నారు. ఈపువ్వు దుంప రకం మొక్క ఒక్కసారి మట్టిలో పాతితే చాలు కొన్ని సంవత్సరాల వరకు చనిపోకుండా ప్రతి సంవత్సరం నెమ్మదిగా పిలకలు వేస్తూ పువ్వు మే నెలలో పూస్తుందని, మొగ్గతొడిగిన నాటినుంచి వికసించడానికి 20రోజులు పడుతుందని ఆయన పేర్కొన్నారు. బుధవారం వికసించిన మేపుష్పాలు మరో నాలుగురోజులపాటు ఉండి పువ్వు పోతుందన్నారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించిన నవోదయ విద్యార్థులు

**వర్గల్, మే 15 (ప్రభాతవార్త):** సిబిఎస్ఈ 10వ తరగతి, 12వ తరగతి పరీక్షల్లో వర్గల్ నవోదయ విద్యాలయం విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, 12వ తరగతి చదువుతున్న నవోదయ విద్యార్థులకు మార్చి, ఏప్రిల్ నెలల్లో సిబిఎస్ఈ బోర్డు వార్షిక పరీక్షలు నిర్వహించగా ఈ పరీక్షల్లో విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయ్యారని పేర్కొన్నారు. 10వ తరగతిలో 74 మంది, 12వ తరగతిలో 33 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా ఉత్తీర్ణులు అయ్యారన్నారు. 10వ తరగతిలో అనిమేశ్‌దాస్ 500 మార్కులకు గానూ 478 మార్కులు సాధించి విద్యాలయ టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. ఎం.సింధు కేతకి 476 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. 12వ తరగతిలో మేఘన సౌమ్య 500 మార్కులకు గానూ 450 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా ఎల్.యాదగిరి 448 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, సాయితేజ 418 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ

**బెజ్జంకి, మే 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గల ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అయన అసుపత్రిలోని రికార్డులను తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో రికార్డులను నమెదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ అసుపత్రికి వచ్చి నిరుపేదలకు అరోగ్య పరీక్షలు చేయించుకునేలా ప్రోత్స హించాలన్నారు. ప్రభుత్వ అసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం అమలు చేస్తున్న అరోగ్య పరమైన పథకాలను సద్వినియోగం చేసుకునేలా వివరించాలన్నారు. నూతనంగా చేపట్టిన అసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌ను అదేశించారు. అయన వెంట డిప్యూటి డిఎంహెచ్ఓ శ్రీనివాస్, ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి డా॥ కృష్ణతేజ సూపర్‌వైజర్ కళావతి, సిబ్బంది అనురాధ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తిచేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి**



మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి సత్తిరెడ్డి

**కొమురవెల్లి, మే 15, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొనుగోలు కేం ద్రాలలో గన్ని బ్యాగుల కొరతతో కొనుగోళ్లల్లో అలస్యం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోలు కేం ద్రాలలో రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో రైతులు వేసవి కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వేసవి కాలం దృష్ట్యా రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు తాడూరి రవీందర్, అత్తిని శారద, తేలు ఇస్తారి, నీల బిక్షపతి,అరుట్ల రవి, తాడూరి మల్లేశం, పుల్లంపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సప్తాహం ఉత్సవంలో పాల్గొన్న ఎంపి బిబి పాటిల్



సిర్గాపూర్‌లో సప్తాహం ఉత్స వంలో ఎంపి బిబి పాటిల్ తదితరులు

**సిర్గాపూర్, మే 15 ప్రభాతార్త:** మండలకేంద్రంలో హనుమాన్ మందిరంలో కొనసాగుతున్న సప్తహం ఉత్స వ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి బిబిపాటిల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిబిపాటిల్‌కు ఆలయ కమిటీ బాధ్యులు సాదరంగా స్వాగతం పలకగా అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి బాధ్యులు బిబి పాటిల్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జన్వాడ సంగప్ప, మాజీ ఎంపిటిసి సభ్యులు రాజ్ కుమార్ సిగ్రే తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో అడ్మిషన్‌లకు దరఖాస్తులు ఆహ్వానం

**మనూర్, మే 15, ప్రభాతవార్త:** మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో విద్యను అర్జించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వరి తెలిపారు. పాఠశాలలో 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రెండు నుంచి ఐదు ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రశాంత వాతావరణంలో స్వంత భవనంలో కొనసాగుతున్న పాఠశాలలో ప్రణాళిక బద్ధంగా విద్యా బోధన అందిస్తున్నామన్నారు. పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు, విద్యార్థిని నికిత 10 జిపిఎ సాధించిందని గుర్తు చేశారు. పాఠశాలలో చేరి మంచి విద్యను అందుకోవాలని, అర్హులు సకాలంలో ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజేశ్వరి సూచించారు.

## పేదలకు ఆర్థిక సహాయం అందజేత

**నంగునూర్, మే 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో బుధవారం ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు చక్రధర్‌గౌడ్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి చెందిన శామంతుల మల్లవ్వకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే గ్రామంలో ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందిన మల్లవ్వ కుటుంబానికి 50 కిలలో బియ్యం అంద జేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్‌గౌడ్, దండవేణి రాజేందర్, ఐలయ్య,బోగి శ్రీనివాస్,వరడోలు శ్రీనివాస్, సాగర్,సందబోయిన రవి, గుండెల్లి కొమురయ్య,దున్నపోతుల సంపత్, గీకురు రాజు, ఏటి భిక్షపతి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

**జిల్లా రెవెన్యూ అధికారికి ఉపాధ్యాయుల వినతి**

**సంగారెడ్డి టౌన్, మే 15, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగిన ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన ఆర్‌డిఓ, సిఐ, ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన పిఓ, ఎపిఓ, ఓపిఓలకు ఒకేవిధంగా రెమ్యూనరేషన్ చెల్లించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని, అందుకు అనుగుణంగా తమకు రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకే పోలీసులతో ఆర్‌డిఓ లాఠీ చార్జి చేయించడం సమాజంపై దాడిచేయడం లాంటిదని మండిపడ్డారు. ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేసిన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు వై.జ్ఞానమంజరి,బి.సాయిలు, నాగారం శ్రీనివాస్, సయ్యద్ సాబెర్ అలీ, గుండు లక్ష్మణ్, అనుముల రాంచందర్, శుభాన్‌సింగ్, దుర్గయ్య, లక్ష్మయ్యయాదవ్, పి.శ్రీనివాసరావు, సోమశేఖర్, ఎం.శామయ్య, భాస్కర్, విజయ్‌భాస్కర్,బి.సాయి తేజ, పాండురంగారెడ్డి, ఆర్.శ్యాంప్రసాద్, పుండరీకం, జి.ప్రభాకర్, సంతోష్‌కుమార్, పత్రి కిషన్, గోపాల్, పి.నరేందర్, యాదయ్య, భూమి శ్రీనివాస్, సాయిలు, మొగులయ్య, నాగేశ్వర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణికి వినత పత్రం అందచేస్తున్న ఉపాధ్యాయులు



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు

## డ్రైనేజీ మరమ్మతు పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్, మే 15, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లోని డ్రైనేజీలకు మరమ్మతు పనులను చేపట్టారు. బుధవారం 5వ వార్డు, 13వ వార్డుల్లో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ గాంధీ విగ్రహం వద్ద మెయిన్ రోడ్డు పక్కన గల మురికి కాలువ చాలా కాలంగా ఓపెన్ డ్రైనేజీ ఉన్నందున ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కలిగాయన్నారు. ఈ డ్రైనేజీ మరమ్మతు పనులు చేపట్టామని తెలిపారు. ఈ పనులను స్వయంగా పరిశీలిస్తున్నట్లు ఆయన చెపాపరు. 5వ, 13వ వార్డుల్లోగల డ్రైనేజీ మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయిస్తానని అశోక్‌గౌడ్ తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ ఆంజనేయులుగౌడ్, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్‌యాదవ్, నర్సింలు, ప్రజలు నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

**రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, రఘువీరారెడ్డి**

**నర్సాపూర్ మే 15, ప్రభాతవార్త :** దేశంలో జరిగిన, జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యదిక స్థానాల్లో విజయం సాధించి తిరిగి అధికారం చేపడుతుందని ఆ పార్టీ నేతలు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, రఘువీరారెడ్డి అన్నారు. బుధవారం బిజెపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడి చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలు, యువకులు, రైతులు అందరూ ఆకర్షితులై బిజెపికి ఈ ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేశారన్నారు. నరేంద్రమోడి పరిపాలన ప్రపంచదేశాలకు ఆదర్శంగా ఉందని ఆయా దేశాల నేతలు మెచ్చుకుంటున్నారని తెలిపారు. కాగా మెదక్ పార్లమెంట్ స్థానంలో బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు విజయం ఖాయమన్నా ధీమాను వారు వ్యక్తం చేశారు. ఈమేరకు ఈపార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టికి అకుంఠిత దీక్షతో పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు, ఓట్లు వేసిన ప్రజలకు వారు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యనరకమంలోబిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, రఘువీరారెడ్డి లతో పాటు ఓబిసి జిల్లా పాధ్యక్షులు గుండం శంకర్, కన్వీనర్ ఎల్లం, ఎరుకలిసంఘం జిల్లా అధ్యక్షులు బిక్షపతి,జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు, వెల్యేకన్నె మాజీ సర్పంచ్ రాజెందర్,మండల బిజెపి ఉపాధ్యక్షులు బాలరాజు, ప్రదాన కార్యదర్శి నాగేశ్‌గౌడ్, బిజెవైఎం నాయకులు అరవింద్‌గౌడ్ వాల్దాస్, నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జులు, భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు మల్లేష్‌గౌడ్, రఘువీరారెడ్డి



కౌడిపల్లిలోని అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై సలహాలు, సూచనలు ఇస్తున్న డిఈవో రాధాకిషన్ తదితరులు

## జూన్ 5లోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి : డిఈవో రాధాకిషన్

**కౌడిపల్లి, మే 15, ప్రభాతవార్త :** జూన్ 5లోగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తిచేయాలని డిఈవో రాధాకిషన్ అన్నారు. బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఎఎపిసి) పనుల సందర్శనలో భాగంగా డిఈవో రాధాకిషన్ కౌడిపల్లి మండలంలలోని యుపిఎస్ సదాశివపల్లి, ఎంపిపిఎస్ భూరుగడ్డ పాఠశాలలను సందర్శించి పలు సూచనలు చేశారు. కౌడిపల్లి మండలంలో మొత్తం 38 పాఠశాలలు ఎంపిక కావడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలలు జూన్ 5వ తేదీలోగా తాగునీరు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ రిపేర్ పనులు పూర్తి చేయాలన్నారు. పనులు చేయడానికి ఇప్పటివరకు అన్ని పాఠశాలలకు 25 శాతం డబ్బులు అడ్వాన్స్‌గా జమచేయడం జరిగిందన్నారు. గైడ్‌లైన్స్ ప్రకారం వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో సుదర్శనమూర్తి, ఏఎస్ఓ నవీన్‌కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయయులు యాదగిరి, ఓం ప్రకాష్, బుచ్చిరెడ్డి, ఏఈ రవిమోహన్, పంచాయతీసెక్రటరీ రేణుర, వివో కవిత, ఎంఐఎస్ ఆంజనేయులు, సిఆర్‌పి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి టౌన్, మే 15, ప్రభాతవార్త:** 2024-25 విద్యా సంవత్సరానికిగాను కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి ఎస్‌సి, ఎస్టీ, బిసి, పిహెచ్‌సి, మైనార్టీ, ఈబిసి విద్యార్థులు ఆన్‌లైన్ ద్వార ప్రవేశానికి ధర ఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిటి అఖిలేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2024 లో 10వ తరగతిలో ఉత్తీర్ణులై జిపిఎ 7.0 ఆపైన సాధించిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో సంబంధిత పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, తెలంగాణ రెసిడెన్సియల్ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్, నవోదయ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, పథకం కింద చదివిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు అన్నారు. మే 30వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఇ అఖిలేష్‌రెడ్డి సూచించారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**కోహెడ, మే 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను కురుమ సంఘం మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు బుధవారం పరామర్శించారు. తీగలకుంటపల్లె గ్రామా నికి చెందిన కూకట్ల కొమురయ్య, పరివేద గ్రామానికి చెందిన బొప్పన పల్లి ఐలయ్య, లక్ష్మీపురం గ్రామానికి చెందిన బండారి లక్ష్మీ వివిధ కార ణాలచే మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం కురుమ సంఘం అధ్వర్యంలో బాధిత కుటుంబాలకు 50 కిలలో బియ్యం అందజేశారు. మండలంలోని కుర్మలకు ఎలాంటి ఇబ్బం దులు వచ్చిన అండగా నిలుస్తామని మండల కురుమ సంఘం అధ్య క్షులు, ఎంపిటిసి కోనే శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు కూకట్ల శ్రీశైలం, మీస కొమురయ్య, ఇరు రాజయ్య, చిగురు రాజమల్లయ్య, గుడ్ల సమ్మయ్య, భూమల కనకయ్య,దయ్యాల మహేందర్, తీగలకుంటపల్లి. పరివేద,లక్ష్మీపూర్ గ్రామాల కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కనుల పండువగా ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బాల్యంలోనే నచ్చిన అంశాన్ని ఎంపిక చేసుకొని శిక్షణ, సాధనలతో రాటుతేలితే జాతీయస్థాయిలో గుర్తింపుపొ ందడానికి అవకాశం ఉంటుందని సినిమా హీరో స ంపూర్ణేష్ బాబు అన్నారు. సిద్దిపేట వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణశిబిరం ముగింపు ఉత్స వం జిల్లా కేంద్రం లోని విపంచి కళా నిలయంలో కనుల పండుగగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. నైతిక విలువలు, భగ వద్గీత శ్లోకాలు, అబాకస్, కర్రసాము, చిత్రలేఖనం. చేతిరాత, నీతి కథలు, నృత్యం తదితర అంశాల్లో శిక్షణపొందిన పిల్లలు తమ అదు భుతమైన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా సినిమా హీరో సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ సిద్దిపేట అన్ని రంగాల్లో పురోగమించడం సంతోషంగా ఉందన్నారు. పిల్లల్లో ఎంతో శక్తి దాగి ఉంటుందని దానిని గుర్తించి వెలికి తీయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందన్నార. సినిమా నటులు సిల్వర్ సురేష్ మాట్లాడుతూ సృజానాత్మక రంగాల్లో మెరవడానికి ప్రస్తుతం ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు.జర్నలిస్టు దేవికరెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను నేర్పాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రంరెడ్డి, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగా సొసైటీ,యుటిఎంఎ ప్రతినిధులు అంజయ్య, తోట అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, తోట సంధ్య, తోట సతీష్, చిప్ప ప్రభాకర్, గంగాపురం శ్రీనివాస్, రాజ్‌కుమార్, రవి, అనిల్, సురేష్, మనీషా,



శిక్షణ తీసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన సినీనటుడు సంపూర్ణేష్‌బాబు తదితరులు



మాట్లాడుతున్న టిఎస్‌యుటిఎఫ్ నాయకులు

### ఉపాధ్యాయులపై లాఠీచార్జికి కారకుడైన

## ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

**టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు**

**నర్సాపూర్, మే 15, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులపై లాఠీచార్జీ చేయించిన నారాయణఖేడ్ ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జీ చేయడాన్ని ఆయన ఖండించారు. బుధవారం టిఎస్‌యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయు లపై లాఠీచార్జీ చేసిన ఆర్డీవో, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని పివో, ఏపివోలకు రోజుకు 6 వందలు, ఓపివోలకు 4వందలు రాష్ట్ర ప్రభుత్వం జివో నెంబర్ 691ని ఈనెల 11న విడుదల చేసిందన్నారు. ఆ ఉత్తర్వుల ప్రకారం మెదక్ నియోజకవర్గ పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజక వర్గాల్లో పిఓ, ఏపివోలకు రూ. 3,150 చెల్లించగా నారాయణఖేడ్‌లో రూ. 2400 ఇచ్చారన్నారు. ఈసీ ఆదేశాలకు విరుద్ధంగా సంగారెడ్డి జిల్లాలో 5 అసెంబ్లీ సెగ్మెంట్‌లలో తక్కువపారితోషికాన్ని చెల్లించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు సాయితేజ, కేశవరావు, ప్రభాకర్, సుధాకర్, అనురాధ తదితర ఉపాధ్యాయుల, ఉద్యోగులపై ఆర్డీవో ఆదేశాలమేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జీ చేసి గాయపరిచారన్నారు. నిబంధనలను పాటించకుండా ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యంచేసిన ఆర్డీవో, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ చరణ్‌రెడ్డి, పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవి, ఎస్‌కె.నాగూల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.



స్వామి మృతదేహాన్ని పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## ఉరేసుకుని ఆటోడ్రైవర్ ఆత్మహత్య

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, మే 15 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన ఆటో డ్రైవర్ పసుల స్వామి ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో స్థానిక కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, శేఖర్ తదితరులు ఉన్నారు.

**స్వామి మృతి బాధాకరం: గాడిపల్లి అనూఫ్**

గజ్వేల్ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన పసుల స్వామి ఉరివేసుకొని మృతిచెందగా అతని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాడిపల్లి అనూఫ్ పరామర్శించి ఆర్థికసహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా చూస్తానన్నారు.

### ఏడాదిగా జీతం రాక...పొగ చిమ్ని ఎక్కి

## కార్మికుడి ఆత్మహత్యా యత్నం

**-మంత్రి హామీతో సమస్య పరిష్కారం**

**జహీరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ఏడాదిపాటు జీతం అందక మనస్థాపానికి గురైన కార్మికుడు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన మండల పరిధిలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగాంలో బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కర్మాగారంలో పనిచేస్తున్న రమేష్ బాబు కు ఏడాది కాలంగా కర్మాగార యాజమాన్యం జీతం చెల్లించకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై బుధవారం కర్మాగారంలోని పొగ వెళ్లే చిమ్నిపైకి ఎక్కి ఆత్మహత్యా యత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. పట్టణ సిఐ ఆర్.రవి, రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ ఎస్ రవీందర్ అధికారులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని విషయాన్ని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుతో ఫోన్‌లో ఫిలిం డెవలప్‌మెంట్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి మాట్లాడారు. అప్పటికప్పుడే మంత్రి శ్రీధర్‌బాబు కర్మాగార యాజమాన్యంతో మాట్లాడి కార్మికుడు రమేష్ బాబుకు రావాల్సిన బకా యిలు చెల్లించేందుకు యాజమాన్యం సై అనడంతో కార్మికుడు చిమ్నిపై నుంచి కిందకి దిగివచ్చాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, కార్మిక సంఘం నాయకులు ఎంజి రాములుయాదవ్, కొత్తూర్(బి) మాజీ సర్పంచ్ జగన్మోహన్‌రెడ్డి, కర్మాగారం అధికారులు పాల్గొన్నారు.



కార్మికుడి సమస్యను పరిష్కరించిన ఎఫ్‌డిసి చైర్మన్ గిరిధర్‌రెడ్డి